

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వార్త


## ముసునూరు మహాలక్ష్మమ్మ ఆలయంలో ప్రారంభమైన ఉత్సవాలు





**కావలి, మార్చి 22 ప్రభాతవార్త** విద్యుత్ దేదీప్యమాన దేవతల కటౌట్లు, విద్యుత్ వెలుగుల మధ్య ముసునూరు మహాలక్ష్మమ్మ దేవాలయం భక్తుల్ని ఎంతగానో ఆకర్షిస్తుంది. కావలి మున్సిపాల్టీ పరిధిలో ముసునూరులో వేంచేసి వున్న మహాలక్ష్మమ్మ ఆలయంలో ఉగాదిని పురస్కరించుకొని బుధవారం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ బాధ్యులు, శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యులు, వైసిపి నేత కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బుధ, గురు రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలు కనులవిందుగా జరుగుతున్నాయి. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో రెండు రోజుల పాటు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుపుతున్నామని కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తెలిపారు. భక్తులు వేలాదిగా పాల్గొని మహాలక్ష్మమ్మ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. మొదటి రోజు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జిల్లా సహకారశాఖాధికారి కార్యాలయ భవనం ప్రారంభం



**నెల్లూరు అర్బన్,మార్చి22ప్రభాతవార్త:** నెల్లూరు కలెక్టరేట్ ఆవరణలోని ఆధునీకరించిన భవనంలో జిల్లా సహకారశాఖాధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు ప్రారంభించారు. బుధవారం జిల్లా సహకారశాఖాధికారి తిరుపాల్‌రెడ్డితో కలిసి కలెక్టర్ ఈ భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన ప్రత్యేకపూజల్లో కలెక్టర్ పాల్గొన్నారు.ఆధునీకరించిన ఈభవనంలో మొదటి అంతస్థును జిల్లాసహకారశాఖకు కేటాయించారు. ఇకనుండి ఈభవనంలో సహకారశాఖ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈకార్యక్రమంలో తిరుపాల్‌రెడ్డి, డిఆర్వో సి.వెంకటనారాయణమ్మ, మత్స్య, వ్యవసాయశాఖల జెడిలు నాగేశ్వరరావు, సుధాకర్‌రాజు, ఉద్యానవనశాఖాధికారి సుబ్బారెడ్డి, సహకారశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెంచలకోనలో వైభవంగా ఉగాది వేడుకలు



**పెంచలకోన (రాపూరు), మార్చి22 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో బుదవారం తెలుగు సంవత్సరాది ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకోనిశ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వైభవంగా ఉగాధి వేడుకలు నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున 4 గంటలు స్వామి వారి ఆలయంలోని మూలమూర్తికి ప్రత్యేకంగా అభిషేకం, 5 గంటలకు పూలాంగి సేవ నిర్వహించారు.ఉదయం 8.30 గంటలకు స్వామి వారికి అత్యంత ప్రీతప్రాతమైన గరుడవాహనంపై వుంచి కోనలో క్షేత్రోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 10.30కు స్వామి వారి ఆస్థాన మండపంలో శ్రీ శోభాకృత నామ సంవత్సర పంచాగ శ్రవణాన్ని వేదపండితులు నిర్వహించారు. 11 గంటలకు స్వామి వారి కళ్యాణ మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులతో కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితులు,భాజాభజంత్రీలు, మంగళవాయిద్యాల మధ్య వేద మంత్రాలతో శాస్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు గోనుపల్లి గ్రామంలోని స్వామి వారి ఆలయంలో ఉగాధి ఆస్థాన ఉత్సవం ఆలయ ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## కోనలో ముగ్గురు అర్చకులకు ఉగాది పురస్కారాలు



**పెంచలకోన(రాపూరు),మార్చి22ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారికి సేవ చేస్తున్న ఇద్దరు అర్చకులకు,ఒక వేదపండితునకు బుదవారం ఉగాధి పురస్కారాలను ఆందజేవారు.కోనలో నిరంతరం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామ వారికి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్న ఈ స్వాములకు రాష్ట దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు కోనలో అర్చకులుగా వున్న గుండ్లూరు శశి కుమార్ స్వామి, ఎ.అమరేంద్ర బాబు తోపాటు వేదపండితునిగా సేవలు అందిస్తున్న జి.సాయి ప్రసాద్ స్వాములకు శోభకృత్ నామ సంవత్సర ఉగాధి పురస్కారాలను ఆందజేశారు. వీరికి రూ.10,116ల సంభావనతో పాటు,శాలువా,పంచె,కండువా, మరియు పండ్లను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డితో పాటు ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు సీతారామయ్య స్వామి, పెంచలయ్య స్వాములు ఆందజేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు త్రినాధ్ స్వామి, వినోద్ స్వామి, ఆలయ సిబ్బంది పి.లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

## పందులు,కుక్కల సమస్యను పరిష్కరించండి



**రాపూరు,మార్చి22ప్రభాతవార్త** రాపూరులో ప్రజలకు ఇబ్బందిగా వున్న పందులు,కుక్కల సమస్యను పరిష్కరించాలని అధికారులను తిరుపతి పార్లమెంటు మైనారిటి ఉపాధ్యక్షుడు, రాపూరు పట్టణ టిడిపి ఆధ్యక్షుడు షేక్ ముక్తియార్ బుదవారం ఒక ప్రకటనలో కోరారు. ముస్లింటకు పవిత్రమైన రంజాన్ మాసం గురువారం నుండి ప్రారంభమైతున్న నేపధ్యంలో మసీదుల వద్ద ముస్లింలకు ఇబ్బందిగా మారిన పందులను వెంటనే వేరే ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు.పట్టణంలో ఇటీవల కాలంలో కుక్కల బెడద ఎక్కువగా వుందన్నారు. ఎక్కడి నుండో గజ్జి వ్యాధి సోకిన కుక్కలు పెద్ద ఎత్తున వీదులతో తిరుగుతూ ప్రజలపై,చిన్నారులపై దాడులు చేస్తున్నాయాన్నారు.అధికారులు స్పందించి కుక్కలు,పందులను,కోతులను వెంటనే పటించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు.

## గ్రామదేవత కళుగోళ శాంభవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కావలి, మార్చి 22 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న గ్రామదేవత శ్రీ కళుగోళ శాంభవి ఆలయంలో ఉగాదిని పురస్కరించుకొని బుధవారం విశేష పూజలు నిర్వహించారు.

అమ్మవారి ఆలయాన్ని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, పూజారులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. భక్తులు విశేషంగా ఆలయానికి తరలివెళ్లి కళుగోళ శాంభవికి ప్రత్యేక పూజలు చేశారు.













ఉగాది పర్వదినాన్ని జిల్లావాసులు వేడుకగా జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేకపూజలు, అన్నదానాలు చేశారు. నెల్లూరు నగరంలోని ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం, పోలేరమ్మ దేవస్థానంతో పాటు అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో భక్తులు పొంగళ్లు పెట్టి మెక్కులు తీర్చుకున్నారు.









## కలెక్టరేట్‌లోని తిక్కనప్రాంగణంలో ఉగాది వేడుకలు



**నెల్లూరుఅర్బన్, మార్చి22 ప్రభాతవార్త:** శుభకృత్‌నామ సంవత్సర ఉగాది జిల్లా ప్రజలందరికీ సకలశుభాలు అందించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ,ఆయురారోగ్యాలతో జీవించాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు ఆకాంక్షించారు, బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని శోభకృత్‌నామ సంవత్సర ఉగాదివేడుకలను మన సంస్కృతీసాంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలను జెడ్పిచైర్మెన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతిలతొ కలిసి జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు జ్యోతిప్రజ్వలనం గావించి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలపేరుతో అమలుచేస్తున్న సంక్షేమపథకాలన్నీ సంపూర్ణంగా ప్రజలందరికీ అంది ఆర్ధికంగా పరిపుష్టి సాధించాలని, పుష్కలంగా వర్షాలు కురిసి అన్నదాతలు సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. త్వరలో ప్రభుత్వం అమలుచేయనున్న వైఎస్‌ఆర్ ఆసరాకు సంబంధించి మండల, జిల్లా స్థాయిలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, మహిళలందరూ ఇందులో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.తొలుత తిక్కనప్రాంగణానికి విచ్చేసిన కలెక్టర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలుకగా ప్రముఖ పంచాంగకర్త ఆలూరు శిరోమణిశర్మ ఉగాది పంచాంగవవణం విన్పించారు. శోభకృత్‌నామ సంవత్సరంలో అన్నిశుభాలేనని, అన్నిరంగాల్లోనూ జిల్లా అభివృద్ధిపధంలో పయనిస్తుందని ఆయన తన పంచాంగశ్రవణంలో పేర్కొన్నారు. చిన్నారుల నృత్యప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం కవులు తమ కవితాశీర్షికలను చదివి విన్పించారు.

ఈసందర్భంగా కవులు, కళాకారులను జిల్లాకలెక్టర్, జెడ్పిచైర్‌పర్సన్, మేయర్, డిఆర్వోలు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూఅధికారి వెంకటనారాయణమ్మ, మత్స్యశాఖ, వ్యవసాయశాఖ జాయింట్‌డైరెక్టర్లు నాగేశ్వరరావు, సుధాకర్‌రాజు, ఏపిఎంఐసి, హార్టికల్చర్‌పిడిలు శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, జిల్లాపర్యాటక, సాంస్కృతికశాఖాధికారి కనకదుర్గాభవని, బిసివెల్ఫేర్ అధికారి వెంకటయ్య, ఆర్డీవో మలోల, జిల్లాస్థాయి అధికారులు, కవులు,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి 1001 కలశపు బిందెలతో 'జలాభిషేకం'



**కావలి, మార్చి 22 ప్రభాతవార్త** కావలి పట్టణం లత థియేటర్ ఎదురుగా వేంచేసి వున్న గంగమ్మ గుడి ఆలయంలోని గంగమ్మ తల్లికి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గంగమ్మ తల్లి భక్త బృందం ఆధ్వర్యంలో బుధవారం 1001 కలశపు బిందెలతో మహిళలు, బాలికలు జలాభిషేకం చేశారు. కావలి శివాలయం నుంచి నీటి బిందెలతో మహిళలు, బాలికలు, యాదవ నేతలు ఊరేగింపుగా గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. బొల్లావులు, వీరతాళ్లు, నెమలి ఆటలు, కీలు గుర్రాలు, కొత్తగూడెం సాయినాథ్ డ్రమ్స్ పార్టీ, డప్పు ట్రూప్, టాల్మెన్ ప్రదర్శన, గంగమ్మ తల్లి, భద్రకాళి, రాక్షసుడు వేషధారణల మధ్య ఊరేగింపు కనులవిందుగా సాగింది. మళ్లీ పాడిపంటలతో అందరం పచ్చగా వుండాలి...గంగమ్మ తల్లి అంటూ, కరుణించు మాతా, సకాలంలో వర్షాలు కురిపించి ఆదుకో తల్లి అంటూ భక్తులు వేడుకున్నారు. ఉదయం అభిషేకం, పూలంగిసేవ, పూజా కార్యక్రమాల్ని ఆలయంలో నిర్వహించారు. రాత్రి ప్రసాద వినియోగం, మహిళలచే కోలాటం, అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు లైటింగ్‌ను స్వీయ నిధులతో ఏర్పాటు చేశారు. కావలి జెయంసి కనస్ట్రక్షన్స్ అధినేత, ప్రముఖ రియల్టర్, గుప్తదానాల దాత జెనిగర్ల మహేంద్ర యాదవ్ స్వీయ నిధులతో 1001 స్టీల్ పెద్ద బిందెలు కొనుగోలు చేసి జలాభిషేకంలో పాల్గొన్న మహిళలకు అందజేశారు. పట్టణంలోని యాదవ నేతల భూరి విరాళాలతో గంగమ్మ తిరునాళ్ల గ్రామోత్సవాన్ని నిర్వహించారు.జై గంగా భవానీ అంటూ మహిళలు అమ్మవారికి జలాభిషేకం చేశారు.

## కన్నులవిందుగా శ్రీనివాసుని కళ్యాణం



**కలువాయి మార్చి 22 ప్రభాతవార్త** ముత్యాల తలంబ్రాలు...మంగళవాయిద్యాలు....పచ్చతోరణాల మధ్య కలియుగ వైకుంఠ శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం స్థానిక లక్ష్మీనరసింహస్వామి ఆలయం నందు కన్నుల పండుగగా జరిగింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం కలువాయికి చెందిన శ్రీవారి భక్త బృందం సహకారంతో ఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి ఆద్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు సుదర్శన సోమశేఖరస్వామి బృందం అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వేకోజామున స్వామి వారికి పంచామృతాభిషేకం అనంతరం అలంకార దర్శనం నిర్వహించారు.సాయింత్రం స్థానిక బజారు వీధి నుండిస్వామి వారి భక్తులు స్వామి అమ్మవార్లు వేషదారుణలు ధరించి పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు మంగళవాయిద్యాలతో ఆలయానికి చేరుకున్నారు.అనంతరం కళ్యాణ వేదికపైన స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు.స్వామి అమ్మవార్ల కళ్యాణం విశిష్టతను వేదపండితులు అత్యంత వైభవంగా వివరించారు.కలువాయికి చెందిన లలితా పారాయణ బృందం మహిళలు చేసిన కోలాట, నృత్యకార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. మూడు సంవత్సరాల నుండి ఉగాది పండుగ సందర్భంగా కళ్యాణం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## బోగోలులో శుభకృత నామ సంవత్సర వేడుకలు



**బిట్రగుంట, మార్చి 22 ప్రభాతవార్త** బోగోలు మండలంలో బుధవారం శుభకృత నామ తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాదిని విశిష్టతను తెలియజేస్తూ పంచాంగ శ్రవణం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి 16 రోజుల పండుగను పురస్కరించుకొని ఏకాంత సేవ నిర్వహించారు. విశ్వ నాధ రావుపేటలోని తాళ్ళూరు వెళ్లే మార్గమధ్యంలో వున్న శ్రీవారి పాదాల వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంకా పలు దేవాలయాలలో పంచాంగ శ్రవణం, ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో దైవదర్శనానికి వెళ్లి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అపస్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు



**ఆత్మకూరు, మార్చి22ప్రభాతవార్త:** అపస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు డివిజన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆత్మ కూరులోని బిఎస్ఆర్ సెంటర్‌లో ఉగాది పండుగ సంబరాలను నిర్వహించారు .ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమరతా సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సత్యంజీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అనగానే జనవరి అనే విధానం ప్రనజలకు తెలియక దానినే రకరకాలుగా వికృత చేష్టలతో జరుపుకొని విద్యార్థులు, నేటి తరం దారితప్పి ప్రవరిస్తున్నారు. కానీ అన్ని విధాల సవ్యమైన సాంప్రదాయమైన మననూతన సంవత్సర ఉగాది పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్ళిమన సాంప్రదాయాలనుకాపాడాలనే ఉద్దేశంతో ఈకార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఉగాది పచ్చడిని 950కప్పులు పంచారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు, అనంతసాగరం ,ఏఎస్‌పేట,మర్రిపాడు మండలాల అపస్ కార్యకర్తలు,నాయకులు హాజరయ్యారు .

## నిర్లక్ష్యం వలనే ప్రమాదం





**కోవూరు, మార్చి22 ప్రభాతవార్త** : చెన్నై నుంచి కార్టూన్ బాక్స్ లోడుతో వస్తున్న లారీ డ్రైవర్ అప్రమత్తం లేని కారణంగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. అతివేగంగా ముందు వెళ్తున్న లారీని ఢీకొనడంతో లారీలోనే ఇరువురు క్యాబిన్‌లో ఇరుక్కు పోవడం జరిగిందని, క్రేన్, జేసీబీ సహాయంతో మృతదేహాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎటువంటి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా హైవే మొబైల్, పోలీసుల సహకారంతో ట్రాఫిక్‌ను క్రమబద్దీ కరించడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించినట్లు ఈ సందర్భంగా ఎస్సై డి. వెంకటేశ్వరరావు తెలిపారు.

## వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మార్చి22 ప్రభాతవార్త :** గాలికుంటు వ్యాధి నివారణకు గానూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న టీకా కార్యక్రమాన్ని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మాధవీలత తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 31వ తేది వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేయాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు కోవూరు మండలంలో 7454 పశువులకు టీకాలు వేయాలనే లక్ష్యంగా నిర్ణయించగా బుధవారం నాటికి 46 వేల పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విడవలూరు మండలంలో 8750 పశువులకు టీకాలు వేయాలనే లక్ష్యంగా నిర్ణయించగా.. ఇప్పటివరకు 4507 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. మిగిలిన పశు రైతులు కూడా ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## సిఐ నాగేశ్వరరావ్ మృతి బాధాకరం



వింజమూరు,మార్చి22ప్రభాతవార్త: ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావ్ ఆకస్మిక మృతి పోలీస్ శాఖకు తీరని లోటు అని కలిగిరి సిఐ సాంబశివరావ్, వింజమూరు ఎస్ఐ జంపాని కుమార్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ ఒక సమర్ధవంతమైన అధికారిని కోల్పోయిందని శోకతప్త హృదయాలతో పేర్కొన్నారు. వింజమూరు పోలీస్‌స్టేషన్‌లో సిఐ నాగేశ్వరరావ్ అకాల మృతికి చింతిస్తూ సిఐ, ఎస్ఐ తన సహచర పోలీస్ సిబ్బందితో సంతాప సభ నిర్వహించారు. సిఐ నాగేశ్వరరావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విధులను క్రమశిక్షణతో నిర్వహిస్తున్న తరుణంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురికావడం హుటాహుటిన హాస్పటల్‌కు తరలించి వైద్యసేవలందిస్తున్న సమయంలో నే మృతిచెందడం బాధాకరమన్నారు. ఈసందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పోలీసులు మౌనం పాటించారు. సిఐ నాగేశ్వరరావ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# దళితులపై కేసులు నమోదు చేయడం దుర్మార్గం

**నెల్లూరుటౌన్,మార్చి22ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోఇ కోత్తూరు అంబాపురం సర్వే నెం.1.1 సర్వే నెంబరులో గుడిసెలు వేసుకోని జివనం సాగిస్తున్న దళితులపై నెల్లూరు నగర ఎమ్మెల్యే అనీల్ కుమార్ యాదవ్ ప్రోత్సహంతో అక్రమంగా దళితులపై కేసులు నమొదు చేయడంపై పలువురు దళిత నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోనిఅంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంల బుదవారం వారు మాట్లాడుతూ 1970లో సుమారు 80 మంది దళితులకు 180 ఎకరాలను పంపిణీ చేశారని రికార్డులతో సహా వారు మీడియాకు తెలియచేశారు. ప్రస్తుతం సర్వే నెం.1.1లో 12 ఎకరాల భూములలో ఇప్పటికే రెండు ఎకరాలను ఓ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు అక్రమించుకోని భవనాలుకూడా నిర్మింప చేశాడని వారిపై చర్యలు తీసుకోకుండా మిగిలిన 10 ఎకరాలలో గుడిసెలు వేసుకున్న దళితులపై కేసులునమొదు చేయడం ఎంతవరకు పద్దతని వారు ప్రశ్నించారు.

ఎమ్మెల్యే అనుచరులకు ఒక న్యాయం, దళితులకు ఒక న్యాయమా అంటూ ప్రశ్నించా రు.నెల్లూరు నగర ఎమ్మెల్యే మాదిగల భూముల్లో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారంటూవారు నిలదీశారు. దళితుల భూముల్లో జోక్యం చేసుకుంటే వైసిపికి వ్యతిరేకంగా దళితులు పెద్ద ఎత్తున ఉద్యమంచేస్తామని హెచ్చరించారు.ఎస్సీ,ఎస్టీ,బిసి ,మైనారిటీ యునైటెడ్ ఫోరం జాతియ ఆధ్యక్షుడు రవి రాఘవేంద్ర,జిల్లా కన్వీనర్ విజయకుమార్, మాదిగ ఉద్యోగసంఘం జిల్లా నేతకుడుముల సుబ్బా రావవు, వెంకట్రావు మాదిగ,తాటిపర్తిరఘు,జాలాది శ్రీనివాసులు,ఎం.కన్నకేశ్వరరావు,సల్మాన్, తదితరులున్నారు.



## ఉదయగిరి వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ఉదయగిరి మార్చి 22 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం గ్రామంలోని బస్టాండ్ సెం టర్‌లో జిఎంకె ట్రస్టు అధినేత గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి గ్రామస్తులకోసం మంచినీటి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.ఈ వాటర్ ప్లాంట్ ద్వారాగ్రామస్తులు వేసవి కాలంలో చల్లని నీటితో దాహార్తి తీర్చుకోవచ్చునని తెలిపారు.ఈ వాటర్ ప్లాంట్‌ను గండిపాళెం సర్పంచ్ రాపల్లి భారతీ చేతులు మీదుగా ప్రారంబించారు. ఈకార్యక్రమానికి పంచాయితీ సెక్రటరీ అమర్‌నాద్‌రెడ్డి, విఆర్ఒ బి వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గోన్నారు.



## ఎమ్మెల్యేకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వింజమూరు నేతలు

వింజమూరు,మార్చి22ప్రభాతవార్త: శోభాకృతు నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వింజమూరు మండలానికి చెందిన వైసిపి నాయకులు బుధవారం ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని, ప్రచార కార్యదర్శి శాంతకుమారిలను కలిసి ముందుగా ఉగాది శుభాకాంక్షలను తెలుపుతూ పచ్చదనం పెంపొందించే హరిత హారం మొక్కలను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఉగాది తెలుగు సంవత్సరాది పండుగ నియోజకవర్గ ప్రజలకు సుఖసంతోషాలు, పాడిపంటలు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలతో తులతూగేలా దేవుని కృపాకటాక్షాలు కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, నాయకులు కొండపల్లి రమేష్, మండాది గోవిందరెడ్డి, బండి కృష్ణారెడ్డి, బయపురెడ్డి విజయకుమార్‌రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, సంజీవరాయుడు,మండాది గురుప్రసాద్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# పారిశుధ్యం అధ్వాన్నం - పందులతో జాతర

**వింజమూరు,మార్చి22ప్రభాతవార్త:** మేజర్ పంచాయతీ అయిన వింజమూరులో పారిశుధ్యం పరమ అధ్వాన్నంగా మారుతోంది. దానికితోడు నిత్యం పలు ప్రాంతాల్లో పందుల జాతరతో ప్రజల అవస్థలు వర్ణనా తీ తంగా ఉంటున్నాయి. పారిశుధ్యంపై పంచాయతీ అధికారులకు తెలిపేందుకు కార్యాలయాలనికి వెళితే కార్య దర్శి 1వ సచివాలయంలో ఉన్నారంటూ , సచివాలయానికి వెళితే పంచాయతీకి వెళ్ళారని చెబుతూ సిబ్బంది కాలం వెలిబుచ్చుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు .గ్రామ పంచాయతీ కార్యదర్శి స్థాని కంగా ఉండకపోగా ప్రతినిత్యం సుదూర ప్రాంతాల నుండి వింజమూరుకు వస్తు విధులు నిర్వహిస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. గతంలో కార్యదర్శి వింజమూరులోనే ఉంటూ నిత్యం ఉదయాన్నే ద్విచక్ర వాహనంపై పంచాయతీ లో పలు ప్రాంతాల్లో తిరుగుతూ పారిశుధ్య పనులను సిబ్బందితో దగ్గరుండి చేయించేవారన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడంతో పారిశుధ్యం ఎక్కడవేసిన గొంగళిఅక్కడే అ న్నచందంగామారింది. ఇటీవల కాలంలో ఎక్కడచూసిన అధిక శాతం ప్రజలు జలుబు, దగ్గు ,జ్వరం తదితర రుగ్మతలతో బాధపడుతూ నిత్యం పదుల సంఖ్యలో ఆసుపత్రులకు వెళుతున్నారు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో పారిశుధ్యం లోపిస్తే రోగాలు మరింత ముదిరి పాకానపడితే ప్రమాదాలు ఉంటాయని సర్వత్రా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ సైతం పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసు కోవాలని ఆదే శిస్తున్నాకార్యదర్శి వేరే ప్రాంతం నుండి వచ్చి విధులు నిర్వహిస్తుండడంతో ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# 22 మంది పేద పిల్లలకు నూతన వస్త్రాలు, అన్నదానం

**కావలి, మార్చి 22 ప్రభాతవార్త** కావలి సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న 22 మంది పేద పిల్లలకు ఉగాదిని పురస్కరించుకొని నూతన వస్త్రాలు వితరణ చేసి అన్నదానం చేయడం ఎంతైనా అభినందనీయమని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్ తెలిపారు. కావలి సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. తమ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అయోధ్యకుమార్ ఈ పేద పిల్లలకు నూతన వస్త్రాలు అందజేసి అన్నదానం చేయడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. ఈ సంస్థకు సహకరిస్తున్న అయోధ్యకుమార్‌ని, దాతల్ని అభినందించారు. అవకాశం వుంటే ఈ సంస్థకు తాను కూడా సహాయ సహకారాలు అందజేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గంధం ప్రసన్నాంజ నే యులు, షేక్ మహబూబ్‌బాషాలు వేసవిని దృష్టిలో పెట్టుకొని పిల్లలందరికి నూతన చెప్పులు అందజే శా రు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా రఘుకుమార్‌రెడ్డి, నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, దాత, కానిస్టేబుల్ జె.అయోధ్యకుమార్, ప్రధానోపాధ్యాయులు నేలటూరు శివప్రసాద్‌రెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, మాజీ సర్పంచ్ రాఘవ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉగాది వేడుకలు

**వింజమూరు,మార్చి22ప్రభాతవార్త:** వింజమూరులో శివాలయం సెంటర్ వద్ద శ్రీశోభాకృత్ నామ సంవ త్సరాన్ని పురస్కరించుకొని నూతన తెలుగు సంవత్సరాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉగాది సందర్భంగా తమ కుటుంబ సభ్యులతో ఆయా ఆలయాలకు వెళ్ళి పూజలు నిర్వహించారు. నివాసాలను మామిడి తోరణాలతో అలంకరించి శోభాయమానంగా తెలుగుదనం ఉట్టిపడేలా అలంకరించి ఉగాదిని పండుగను నిర్వహించారు. ఆరు రుచులతో ఉగాది పచ్చడిని తయారు చేసి నైవేద్యంగా సమ ర్పించారు. ఆ పచ్చడిని ఇంటిల్లిపాది ఆరగించారు. అనేక ఆటుపోటులతో సతమతమవుతున్న జీవితాలను ఇక మీదట పరిపూర్ణమయ్యేలా దీవెనలు అందించాలని ఆలయాల్లో పూజలు నిర్వహించారు. స్థానిక మండపం వద్ద ఉపాధ్యాయ సంఘాలు ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. పలు ఆలయాల్లో పూజారులు పంచాగ శ్రవణం చేశారు. ఈ నూతన సంవత్సరం ప్రజలందరికి శాంతి సౌభాగ్యాలను, ఆయురారోగ్యాలను సిద్ధిస్తుందని ప్రజలు ఆకాంక్షించారు.



## గంగమ్మ జలాభిషేక ఉత్సవంలో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**కావలి, మార్చి 22 ప్రభాతవార్త** కావలి పట్టణంలో బుధవారం జరిగిన గంగమ్మ జలాభిషేక ఉత్సవంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. గంగా భవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావలి శివాలయం నుంచి గంగా భవానీ ఆలయం వరకు సాగిన జలాభిషేక ఊరేగింపులో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ప్రముఖ రియల్టర్, వైసిపి నేత మహేంద్ర యాదవ్ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నేత కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, తదితర వైసిపి నేతలు పాల్గొన్నారు.



## పోలంరెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇప్పించింది నేనే

### పోలంరెడ్డి చరిత్రంతా నాకు తెలుసు : యర్రంరెడ్డి



**బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త** పోలంరెడ్డికి సీటు ఇప్పించింది నేను.... ఆయన చరిత్రంతా నాకు తెలుసు...... ఆయన,ఆయన కుమారుడు పైసా ఖర్చుపెట్టరు అటువంటి నాయకుల్ని చూసి తెలుగుదేశం నాయకులు చొక్కాలు చింపుకోవద్దని పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.వైసిపి కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు కొడవలూరు వద్ద ఈ నెల 13 వ తేది పోలింగ్ బూత్‌లో ఒ అధికారి ఒకటో నెంబర్‌కి ఓటు వేయమని చెబుతుంటే దానిని ప్రశ్నించినందుకు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపైన కేసు పెడతారా అంటు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డు మెంబర్‌న్ని కూడా గెలిపించలేని విడవలూరు మండలానికి చెందిన ఒ బిసి నాయకుడు రెచ్చిపోతున్నాడని బుచ్చిరెడ్డిపాళెంకి వచ్చి ఆయన తొడలు తడుతున్నాడని ఆయన స్వగ్రామంలో ఆయన ప్రతాపం చూపించుకోమని అన్నాడు.2010 తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉండగా అండగా నిలబడి ఆ పార్టీకి బలం చేకూర్చిందినేనే అని యర్రంరెడ్డి చెప్పారు. పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఏ అధికారం లేకుండా పోలింగ్ బూత్‌లోకి పోతుంటే ఎవ్వరు అభ్యంతరం చేయలేదని అన్నారు. దినేష్‌రెడ్డికి ఎటువంటి హోదాలేకపోయినా జొన్నవాడలో ఆయనకు స్వాగతం పలికినా మేము మౌనంగా ఉన్నామని చెప్పారు మౌనంగా ఉన్నమని రెచ్చిపోతే సహించేది లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ నన్ను అభ్యర్థిగా ప్రకటించాలని చూస్తే నాకు వద్దని చెప్పి జిల్లా నాయకుల్ని ఒప్పించి పోలంరెడ్డికి సీటు ఇప్పించి గెలిపించామని చెప్పారు.2019లో పోలంరెడ్డికి సీటు ఇవ్వద్దు ఓడి పోతాడని చెప్పినా చంద్రబాబునాయుడు సీటు ఇచ్చి పరాభవం పొందారని అన్నారు.కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం సీనియర్ నాయకులందరు బయటకు వెళ్లిపోయారు.చేజర్ల వెంకటేశ్వర్లరెడ్డి తప్ప ఎవ్వరు లేరని అన్నారు. పోలంరెడ్డికి ఎంత ఆర్థిక బలం ఉన్నా వృదాయేనని ఆయన సొంత గ్రామంలో ఒక్క వార్డు గెలిపించుకోలేక పోయారని ఎద్దేవ చేశారు. తెలుగుదేశం నాయకులు పోలంరెడ్డిని చూసి చొక్కాలు చింపుకోవద్దని ఆయన హితవు పలికారు. అనంతరం మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి మాట్లాడుతు ఈనెల 13 వ తేది కొడవలూరు మండలంలోని ఒ పోలింగ్ బూత్‌లో ఉదయగిరికి చెందిన ఒ అధికారి తెలుగుదేశం పార్టీకి ఓటు వెయ్యమని చెబుతుంటే ఆవిషయం తెలిసి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశ్నించారని అన్నారు.ఈ సంఘటన జరిగి వారం రోజులైతే ఇప్పుడు కేసులు పెట్టడం విడ్డూరంగా వుందని విమర్శించారు.పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వల్ల ఒ కానిస్టేబుల్ విఆర్‌కి వెళ్లాడని అన్నారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,మేనకూరు సీతారామిరెడ్డి,మోర్ల మురళీ, ఇన్నమూరి నరసింహారావు కౌన్సిలర్లు మల్లారెడ్డి ,చీర్ల ప్రసాద్ శ్రీకాంత్‌రెడ్డి,రెడ్డిపాళెం రమణారెడ్డి,పలువురు వైసిపినాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా పూలంగి సేవ



**కోవూరు, మార్చి22 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శ్రీ గంగమ్మ దేవస్థానంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో అమ్మవారికి రుత్వికులు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూలంగి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వట్టూరు రాధయ్య-లక్ష్మీకాంతమ్మ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయాల్లో పూజలు



కోవూరు, ఏప్రిల్2 2 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని ప్రధాన ఆలయాల్లో బుధవారం ఉగాది పర్వదినం సందర్భంగా ప్రాత:కాలమునే రుత్వికులు ప్రత్యేక అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. గ్రామ దేవత నాగారపమ్మ దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కోనేటి కయ్యలులోని పోలేరమ్మ దేవాలయంలో ఈ పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది సంబరాలు

**చేజర్ల,మార్చి22ప్రభాతవార్త:** మండలంలో బుధవారం తెలుగు సంవత్సరాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం ఆలయాలకు వెళ్ళి ఉగాది పచ్చడి సేవించి పంచాంగ శ్రవణం ఆలకించారు. అమ్మవార్లకు పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎక్కువ గ్రామాల్లో గ్రామ దేవతలకు , పోలేరమ్మకు పొంగళ్ళుపెట్టి నైవేథ్యాలు సమర్పించారు. బంధుమిత్రులతో కలసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలుగు సంవత్సర శుభాకాంక్షలను ఒకరినొకరు తెలుపుకుంటూ సంబరాలు నిర్వహించారు. యువకులు పంచకట్టుతో తెలుగుదనం ఉట్టిపడేలా ఆలయాలకు వెళ్ళి మొక్కులు తీర్చుకున్నారు. ఘనంగా వీరభద్ర స్వామి ఉత్సవాలు ఉగాది సందర్భంగా చిత్తలూరులో వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవార్ల కళ్యాణం నిర్వహిం చారు. ఉదయం నుంచి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను పుర వీధుల్లో ఊరేగించారు. తప్పెట్లు, బాణాసంచా మోతల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామ స్తులంతా భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, ఏప్రిల్22 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడులో వెలసి ఉన్న గ్రామ దేవత చింతాలమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రాత:కాలమునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పడుగుపాడు సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి వారి సోదరులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దివంగత రామిరెడ్డి గజేంద్రరెడ్డి, మోడెం రాధాకృష్ణారెడ్డి, సుగుణమ్మల జ్ఞాపకార్థం భారీ స్థాయిలో అన్నదాన ం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. కృష్ణారెడ్డి, ఆర్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రమేష్‌రెడ్డి, ప్రద్యుమ్నరెడ్డి, భానురెడ్డి, ఉన్నారు.

## మురళీమోహన్ రాజుకు ఉగాది పురస్కారం



**నెల్లూరుటౌన్,మార్చి22ప్రభాతవార్త** వేదహిత పౌండేషన్ ఆధ్వర్యంలో బుదవారం వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం కేసారం గ్రామంవేదహిత పౌండేషన్ ప్రాంగణం నందు శోభకృత్ నామ సంవత్సర ఉగాధి వేడుకల సందర్భంగా చండీ హోమం,పంచాంగ శ్రవణం,ఉగాధి పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగాయి. నెల్లూరుకు చెందిన పినాకిని యూత్ వెల్పేర్ఆధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు చేస్తున్న సేవలను గుర్తించి వేదహిత పౌండేషన్ చైర్మన్ మన్యురింద్ర శర్మ ఆయనకుపురస్కారాన్ని ఆందజేశారు. అతిధులు మురళీమోహన్ రాజు చేస్తున్న సామాజిక,సాహిత్య,కళా సేవల్ని కోనియాడారు.అనంతరం మురళీ మోహన్ రాజుకు ఉగాది పురస్కారాన్ని శాలువా,మోమాంటొ,ప్రశంశా పత్రం,మెడల్‌తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ చైర్మన్ మహాలక్ష్మి,వేదపండితులు తదితరులున్నారు.

## నవనిర్మాణ సేన జిల్లా కార్యలయంలో ఉగాది సంబరాలు




నెల్లూరుటౌన్,మార్చి22ప్రభాతవార్త నెల్లూరు నగరంలోని నవనిర్మాణ సేన జిల్లా కార్యలయంలో ఉగాది పండుగ సందర్భంగా నవనిర్మాణ వ్యవస్థాపక ఆధ్యక్షుడు తాళ్ళూరు రాము, జిల్లా ఆధ్యక్షుడు ఆర్కాట్ కుమార్ ఆద్వర్యంలో నవనిర్మాణ సేన క్రియా శీలకసభ్యత్వ నమొదు కార్యక్రమం జరిగింది. అనంతరం వ్యవస్థాపక ఆధ్యక్షడు రాము మాట్లాడుతూ యువతకు మహిళకు,విద్యార్దులకు,అందరూ అభివృద్ధి పథంలో నడవాలని నవనిర్మాణ సేన పిలుపునిస్తుందన్నారు.

తమ సంస్థ కార్యకలాపాలను రాష్టవ్యాప్తంగా విస్తరించేందుకు మేము రూపోందించడం జరిగింది. సంస్థను బలోపేతం చేసేందుకు మహిళలు, యువతుకు,వి ద్యా ర్ధులకు,రాజకీయ చైత్యం కలిగింప చేసి రాజకీయ నాయకులుగా ఎదగాలన్న వారికి సంఘంలో గు ర్తింపు,పోందాలని వారినినవనిర్మాణ సేన దగ్గరకు తీసుకోని వారికి నాయకత్వ లక్షణాలను నేర్పించి మంచి నాయకులుగా తయరు చేసే విధంగానడుంబిగించి త్వరలో శిక్షణా తరగతులు నిర్వహించబోతున్నట్లు తెలి పారు. జిల్లా ఆధ్యక్షుడు ఆర్కాట్ కుమార్ మాట్లాడుతూరాష్ట ప్రజలకు నవనిర్మాణ సేన కుటుంభ సభ్యులకు ఉగాధి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యదర్శి కిన్నెరమాలకోండయ్య, జిల్లా ప్రదాన కార్యదర్శి పోదిలి మదన్, యువజన విభాగం విజయ్ సూర్య,విద్యార్ధి విభాగం క్రాంతికుమార్, మహిళా విభాగం ప్రభావతి, కృష్ణమ్మ, వంశీ,సుమన్, సంస్థ కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

## మందాటి చెరువు కబ్జాదారులకు అమ్ముతున్న రెవెన్యూ అధికారులు



**కావలి, మార్చి 22 ప్రభాతవార్త** కావలి పట్టణ నడిబొడ్డున ట్రంకురోడ్డుకి ఆనుకొని వున్న మందాటి చెరువును రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు అమ్మేస్తున్నారని కావలి బలిజ,కాపు సంఘం అధ్యక్షులు, జనసేన సీనియర్ నాయకులు తోట వెంకట శేషయ్య తెలిపారు. బుధవారం కావలి జనసేన కార్యాలయంలో కబ్జాకు గురైన స్థల ఫోటోలను విడుదల చేసి మీడియాతో మాట్లాడారు. రెవెన్యూ అధికారుల ధన దాహానికి హారతి కర్పూరంగా మందాటి చెరువు స్థలం మారిందని ఆయన దుయ్యబట్టారు. కావలి పట్టణం మధ్యగా వెళ్తున్న రైలు కట్ట, ట్రంకు రోడ్డు మధ్యలో సర్వే నెం.777లో 113 ఎకరాల 92 సెంట్ల విస్తీర్ణంతో మందాటి చెరువు వుందన్నారు. పట్టణ ప్రజలకు అవసరాలకు ఉపయోగపడే కోట్లాది రూపాయలు విలువ చేసే మందాటి చెరువు స్థలాన్ని అవినీతిపరులైన రాజకీయ నాయకులకు కట్టబెడుతూ రెవెన్యూ అధికారులు ధనదాహానికి పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికే సగం చెరువు పక్కా భవనాలు, విద్యాసంస్థలతో నిండిపోయిందన్నారు. రైతు మెత్తనైతే గుర్రం మూడు కాళ్ళతో నడుస్తుందన్న చందాన ఉన్నతాధికారుల ఉదాసీనత, మెతక వైఖరిల పుణ్యమో అని కావలి తహశీల్దార్ కబ్జాదారులతో చేతులు కలిపారని ఆరోపించారు. ఫలితంగా ఐదారు అడుగుల లోతు కల్గిన చెరువును కబ్జాదారులు భారీ వాహనాలతో మట్టిని తోలి పూడ్చి చదును చేశారన్నారు. ప్రజల ఆందోళన ఫలితంగా కొంతకాలం ఏమార్చి మరలా కాంక్రీట్ పిల్లర్లతో బేస్‌మెంట్ వేసి భవనాల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. మరి కొంత స్థలాన్ని ఆక్రమించి ఇనుప కంచెలు వేశారన్నారు. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మౌనం వ హించడం పట్ల అవినీతికి తలొగ్గారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. చెరువు భూములలో పట్టాలు ఇవ్వకూడదన్న విషయం రెవెన్యూ అధికారులకు తెలుసునన్నారు. ఎలాంటి కట్టడాలు కట్టకూడదనే బలమైన ప్రభుత్వ చట్టం వుందన్నారు. చట్టం మా చుట్టమంటూ అవినీతి అధికారులు, కబ్జాదారులు బరితెగించి కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనానికి గండికొడుతున్నారన్నారు. ఈ అవినీతి కుంభకోణానికి ముఖ్యసూత్రదారి కావలి తహశీల్దార్ అని ఆయన ఆరోపించారు. విజిలెన్స్ అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కావలి తహశీల్దార్‌ను,మున్సిపల్ కమిషనర్‌ను విజిలెన్స్ అధికారులు విచారించి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చెరువు స్థలాన్ని కాపాడాలన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజల అవసరాలకు ఉపయోగపడే మందాటి చెరువు స్థలాన్ని పూర్తి స్థాయిలో కాపాడాలన్నారు. ఆక్రమణదారుల నుంచి చెరువు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. అలాకాని పక్షంలో ఈ అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కాపు, బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నేత తోట వెంకట శేషయ్య హెచ్చరికలు చేశారు.

## అరుణాచలం గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సులు



**కావలి, మార్చి 22 ప్రభాతవార్త** కావలి ఆర్టీసి డిపో నుంచి ఏప్రిల్ 5వ తేదిన అరుణాచలం గిరిప్రదక్షణకు ప్రత్యేక ఆర్టీసి బస్సు సర్వీసులు ఏర్పాటు చేయడం జరిగిందని కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీని వాసులు తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లా డారు. కావలి ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు ప్రతి పౌర్ణమికి అరుణాచలం గిరిప్రదక్షణకు వెళ్లే భక్తుల, యాత్రికుల సౌకర్యార్ధం ఆర్టీసి బస్సులు నడపడం జరుగుతుందన్నారు. ఈ బస్సు ఏప్రిల్ 5వ తేది ఉద యం 8 గంటలకు కావలిలో బయలుదేరి రాత్రికి అరు ణాచలం చేరుతుందని తెలిపారు. గిరిప్రదక్షణ చేసిన అనంతరం తిరిగి బయలుదేరి 6వ తేది సాయంత్రానికి బస్సు కావలికి వస్తుందన్నారు. ఈ సర్వీసుకు సీటు రిజర్వేషన్ చేయడం ప్రారంభించామన్నారు. గిరి ప్రదక్షణకు వెళ్ళే భక్తులు, కావలి ప్రాంత ప్రజలు ముందుకు రిజర్వేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు.

# శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయికి విశేష పూజలు

**బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త** శ్రీశోభకృత్‌నామ నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోభక్తులు పోటెత్తారు.స్వామివారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి నవావరణ పూజలు నిర్వహించారు. దాతలు భక్తులకు వివిధ రకాల ప్రసాదాలు అందజే శారు. సాయింత్రం ఆలయ పురోహితుల చే పంచగాశ్రవణం నిర్వహించారు.ఈకార ్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పుట్టా సుబ్రమ ణ్యంనాయుడు దంపతులు, దేవస్థాన సహాయ కమీషనర్ జెవెంకటసుబ్బయ్య, పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, తిరుమూరు సుప్రజ, గుమ్మారఘురామయ్య,బట్టేపాటి విజయమ్మ, ఆములూరు విమల, గుంటూరు కామేశ్వరీ,కాగొళ్లు పద్మ, ముంగరశివకుమార్ పాల్గోన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా స్వామి అమ్మవార్లు పెనుబల్లి గ్రామో త్సవం నందు భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని స్వామి అమ్మవార్లను దరి ్శం చుకున్నారు.



# సర్వేపల్లికి టీడీపీ కమిటీల ఏర్పాటు

**నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం** సర్వేపల్లి నియోజకవర్గం అనుబంధ, మండల కమిటీలను తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాలతో ప్రకటించి నట్లు, బుధవారం తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి. సురేంద్రరెడ్డి పాత్రికేయులు సమావేశంలో వెల్లడించారు. తిరుపతి పార్లమెంటు తెలుగు రైతు విభాగం అధ్య క్షుడు రావూరి.రాధాకృష్ణమనాయుడు, వెంకటాచలం, తోటపల్లిగూడూరు మండలాల టీడీపీ అధ్య క్షులుగా గుమ్మడి.రాజాయాదవ్, సన్నారెడ్డి.సురేష్‌రెడ్డి, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడుగా పొన్నూరు.రామ కృష్ణయ్య, ముత్తుకూరు మండల ప్రధాన కార్యదర్శిగా నీలం.మల్లిఖార్జునయాదవ్‌లను నియమించామని ఆయన సమావేశంలో పేర్కొన్నారు.



# కలువాయిలో భగవద్గీత శ్లోక కంఠస్త పోటీలు

**కలువాయి మార్చి 22 ప్రభాతవార్త** ఉగాది పర్వదినం సందర్భంగా కలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆద్వర్యంలోబుదవారం స్దానిక శ్రీశివ సాయి కళాశాల నందు భగవద్గీత శ్లోక కంఠస్త పోటీలు నిర్వహించారు.ఈకార్యక్రమానికి మండల స్దాయిలో విద్యార్దిని,విద్యార్దులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గెలుపొందిన విద్యార్దులకు ప్రధమ,ద్వితీయ,తృతీయస్దాయిలో ప్రోత్సహక బహుమతులను అందజేశారు. మండల విద్యాధికారి బాల కృష్ణయ్య, సమితి సభ్యులు రామచంద్రయ్య,ప్రసన్నకుమార్ శ్రీనివాసులు, జివి రమ ణయ్య, శివకుమార్ మల్లికార్జున,విజయ్ బాస్కర్‌రెడ్డి, విశ్వనాద్‌రెడ్డితో పాటు నెల్లూరు నుండి సంస్కృత పండితులు నరసింహారావు,ఉపాధ్యాయులు 170 మంది విద్యార్దులు పాల్గోన్నారు.



## ప్రయాణికుడిలా అవతారమెత్తిన అబ్దుల్

**నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ నివాసి, తెలుగుదేశం పార్టీ బీసీసెల్ కార్యదర్శి మల్లి.సుబ్బరాయుడు బుధవారం కొత్త ఆటోను కొనుగోలు చేశారు.ఈ తరుణంలో తొలిసారిగా తను కొన్న ఆటోలో తొలిసారిగా మీరు కూర్చుని ప్రయాణం చేయాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్‌ను సుబ్బరాయుడు కోరారు.ఆయన కోరిక మేరకుఅబ్దుల్ అజీజ్ ప్రయాణకుడిలా ఆటోలో కొంత దూరం ప్రయాణించాడు.అనంతరం సుబ్బరాయుడుకితొలిబోణీ చేశారు.ఆయన జీవన వృత్తి,కుటుంబంకలకాలం సంతోషంగాఉండాలని అబ్దుల్‌అజీజ్ ఆకాంక్షించారు. వారితోపాటు సాబిర్‌ఖాన్,మునీర్,ఆనంద్ ఉన్నారు.

